జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం । 12 । ఆగస్టు । 2025 । పేజీలు: 11

## నులిపురుగుల నివారణ లక్ష్యం
### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
2




ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే
## పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి




**కలెక్టరేట్, మహేశ్వరం, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి):** ప్రజావాణికి ( 61) ఫిర్యాదులు ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ..మిగతా 2లో

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి
## ఎంతో మేలు చేస్తాయి
వికలాంగులు మనోధైర్యంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం అభినందనీయం
### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి) :** పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో వికలాంగు ల క్రీడల విభాగంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థు లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు. ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ ..మిగతా 2లో



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని
## కాపాడాలి
### నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట కొత్తచెరువు వద్ద వనమహోత్సవ కార్యక్రమం
### పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట కొత్తచెరువు దగ్గర నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవ కార్యక్రమం ఉద్యమంలా ..మిగతా 2లో

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం
## కార్యక్రమం ప్రారంభం
### ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**షాద్ నగర్,ఆగష్టు 11(ప్రజాజ్యోతి):** డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో షాద్నగర్, ఫరూక్నగర్ మండల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటుచేసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం పురస్కరించు కొని అమ్మెల్యే మాట్లాడుతూ మన షాద్నగర్ డివిజన్లోని ప్రభుత్వ ..మిగతా 2లో

ముంపు ప్రాంతాల సమస్యలను వెంటనే
## పరిష్కారం చేయాలి
### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**మహేశ్వరం, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలా నగర్ ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాలనీలో నీరు నిలిచి ఇళ్లలోకి చేరింది. ఈ సమస్యపై కాలనీవాసులు తమ ఆవేదనను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలియజేశారు. ప్రాంత పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో అర్కల కామేష్ రెడ్డి, మదారి రమేష్, అనిల్ యాదవ్, దీప్లాల్ చౌహన్, కాలనీవాసులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్ డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (61) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ%-% 32, ఇతర శాఖలకు %-% 29, మొత్తం 61 దరఖాస్తులు అందాయని ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి

మొదటి పేజీ తరువాయి...

సిల్వర్ మెడల్, ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే టి37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం, టి20 విభాగంలో కె .ఆశిష్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని, తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇప్పటికే కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.

## నులిపురుగుల నివారణ లక్ష్యం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల ఆగస్టు 11(ప్రజా జ్యోతి):** నులిపురుగుల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాల బాలికల్లో నూలి పురుగుల సమస్య నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు విడదల్లో నూలి పురుగు నివారణ మాత్రలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మండల విద్యాధికారి పురం దాస్, గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, అధికారులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

# కార్యక్రమం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...




పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి స్కూలు మరియు జూనియర్ కాలేజీలు.. మొత్తం 689 స్కూల్లో ఉన్న, 1 నుండి 19 సంవత్సరములు గల పిల్లలు 87,642 మంది విద్యార్థులకు ఈరోజు విద్యార్థుల పేగులలో ఉన్న నులిపురుగులను , నివారించడానికి మన తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటుచేసిన ఆల్బెండజోల్ మాత్రం విద్యార్థులకు మ్రింగించనున్నారు అని షాద్నగర్ శాసనసభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 122 వైద్య సిబ్బంది , 286 మంది ఆశాలు మరియు 318 మంది అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, విద్యార్థులందరికీ ఆల్బెండజోలు మాత్రలు వేసుకోవడం వలన వారు పేగులలో ఉన్న నులిపులను నివారించబడతాయని, విద్యార్థులలో రక్తహీనతను తగ్గిస్తుంది అని, ఈ మాత్రలు వేసుకోవడం వలన విద్యార్థుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది అని శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. విద్యార్థులు కడుపులో నులిపురుగులు ఉండవలన వాళ్ళు తీసుకున్న ఆహారము నులిపురుగులు తినడం వలన విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఎదుగుదల తగ్గిపోతుంది అని చెప్పారు. ఈ విద్యార్థులు ఈ మాత్రలు వేసుకున్న తర్వాత నులిపురుగుల



నివారణ జరిగిన తర్వాత విద్యార్థులు ఆరోగ్యంగా హెల్తీగా ధృడంగా మానసిక అభివృద్ధి చెంది వాళ్ళ ఉపాధ్యాయులు చెప్పే పాటలను సిద్ధంగా విని మంచిగా చదువుకోగలుగుతారని షాద్నగర్ శాసనసభ్యులు చెప్పారు. అందువలన 1 నుండి 19 సంవత్సరంలో నీ విద్యార్థుల అందరికీ ఈరోజు ఆల్బెండజోలు మాత్రలు తప్పనిసరిగా మిగించవలసిన బాధ్యత, అందరి వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పైన ఉంది అని వీర్లపల్లి శంకర్ గారు తెలియజేశారు. అలాగే స్కూలు ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు స్కూల్లో ఉన్నత పాఠశాల కొత్త బిల్డింగును, స్కూలు చుట్టూ కాంపౌండ్ వాల్ ను మరియు అడిషనల్ గా మూడు గదులను, దాదాపు కోటి రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. తదుపరి డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగు ఉండటం వలన పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధి పై ప్రభావం చూపుతోందని, అందువలన పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలు మ్రింగించడం వలన, విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా, వారిలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడి మానసికంగా, శారీరకంగా ధృడంగా తయారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమమును ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 10 మరియు ఆగస్టు 10వ తారీఖున వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ లు అమృత, సువర్ణ, ఏఎన్ఎంలు స్వప్న , సుందరి, హెల్త్ సిబ్బంది రవికుమార్, లింగం, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, ద%శీ%గు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరు బస్వం, శ్రీను నాయక్, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, సయ్యద్ ఖదీర్, కరుణాకర్, మరియు స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి

# పర్యావరణాన్ని కాపాడాలి

మొదటి పేజీ తరువాయి...

మొదలుపెట్టారన్నారు. కోట్లది మొక్కలు నాటాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నారన్నారు. మనము మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని మొక్కలు నాటితే వర్షాలు సమృద్ధిగా పడతాయి అన్నారు. మొక్కలు నాటడం అనేది ఎంతో మంచి కార్యక్రమమని గతంలో ఎన్నోసార్లు వన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి కోట్లాది మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు చుట్టుపక్కల గతంలో మొక్కలు నాటడం వల్లే ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు ఎంతో పచ్చదనంగా కనిపిస్తుంది అన్నారు. మనం మొక్కలు నాటడం వల్ల భావితరాలకు ఆక్సిజన్ అందించిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు చొప్పున మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నాయకులు జైపాల్ రెడ్డి, అశోక్ యాదవ్, విజయబాబు, అమరేందర్ రెడ్డి, శివారెడ్డి, శ్రీనివాస్, కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి,గండిఅయ్య, నార్సింగి మున్సిపాలిటీ మేనేజర్ నాగేంద్రబాబు, డిఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, జీవో కృష్ణయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్‌కి భాధ్యతలు గుర్తు చేస్తే

# దేశ ద్రోహులు అవుతామా..?

**దేశంలోని పలు రాష్ట్రాలలో ఎన్నికల సంఘం (ఈసీ) తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడింది**

**లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసే " ఓట్ చోరీ " పోరాటంలో యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపు**





**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి) :** ఎన్నికల కమిషన్ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ చోరీ " ప్రజా ఉద్యమంకి మద్దతుగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాక్ష్యాధారాలతో సహా ప్రతిపక్ష నేత చెప్పిన భారత ఎన్నికల సంఘం మాత్రం రాహుల్ గాంధీపై ఒక రాజకీయ పార్టీల అనుమానాల్ని వ్యక్తం చేస్తుంది అని అన్నారు. సుమోటోగా తీసుకోవాల్సిందిపోయి, లిఖిత పూర్వక ఫిర్యాదుతో పాటు ఆధారాలు సమర్పించమంటుంది అని, ఇక్కడే ఈసీ నిబద్ధతపై దేశ ప్రజల్లో అనుమా నాలు కలిగిస్తున్నాయి అన్నారు. రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఓట్ల దొంగతనానికి ఆధారాలు ఇచ్చారు. అంకెలతో సహా సాక్ష్యాధా రాలను జాతిముందుంచారు అని అన్నారు. ఆధారాలు ఇవ్వడానికి వేరే మార్గం ఏమిటి? దేశం మొత్తం ఓటర్ల జాబితాను స్కాన్ చేస్తూ, ఎన్నికల కమిషన్ కు ఆధారాలు ఇస్తూ ఉంటే, ఎన్నికల కమిషన్ పని ఏమిటి? ఎన్నికల కమిషన్ తన బాధ్యతను నిర్వర్తించాలి అని అన్నారు. ఓ వైపు ప్రజల్లో, ప్రధాన రాజకీయ పక్షాలలో ఎన్నికల ప్రక్రియపై, అది నిర్వహించే సంస్థపై అనేక అనుమానాలు ఉన్నపుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీదే అని అన్నారు. ప్రజా సామ్య వ్యవస్థలో ఓటు అనేది చాల ముఖ్యమైనది అలాంటి ఓటుని కూడా ఈ బీజేపీ పాలనలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి కూడా లేదు అని కళ్ళకి కట్టినట్టుగా రాహుల్ గాంధీ ప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది అన్నారు. రాజ్యాంగం గొప్ప పత్రం అయినప్పటికీ, దాని విజయం దానిని అమలు చేసే వారి ఉద్దేశాలు, చర్యలపై ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ విశ్వసించారు. వారు దానిని దుర్వినియోగం చేసినా లేదా నిర్లక్ష్యం చేసినా, రాజ్యాంగం బలహీనపడవచ్చు.1949లో రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో, " రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేసేవారు చెడ్డవారైతే, అది చెడ్డదే అవుతుంది, రాజ్యాంగం ఎంత చెడ్డదైనా, దానిని అమలు చేసేవారు మంచివారైతే, అది మంచిదే అవుతుంది " అని ఆయన నొక్కి చెప్పారు అని అన్నారు. ఈ దేశంలో నియంతృతంగా పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ విధానాలను ఎండగడుతున్నాడు అని, భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేస్తుంటే, వ్యవస్థల్ని భ్రష్టు పట్టిస్తుంటే చూసి తట్టుకోలేక ప్రధాన ప్రతి పక్ష నాయకుడిగా ప్రశ్నిస్తున్నాడు, మిమ్మలిని ప్రశ్నిచడమే తప్పా? ఇది ఏవిధంగా న్యాయం, ఇది ఏవిధంగా ధర్మం? వందకి వంద శాతం మా ఆరోపణలో నిజం ఉంది అని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలలో ఎన్నికల సంఘం ఈసీ తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు.

దేశ వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భారత దేశ పార్లమెంట్ లో ప్రధాన ప్రతి పక్ష నేతగా రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ చేస్తున్న అరాచకాలమీద దేశ వ్యాప్తంగా కూడా పోరాటానికి పిలుపుని ఇచ్చారు.

దీనికి మద్దతుగా మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటంలో మాతో చేరండి అని అన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 11(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతు న్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 2వ వార్డు రసూల్ పుర బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు గౌస్,ఆయన అనుచరులు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి ,ప్రవేశ పెడుతున్న పథకాలు,ఆయన మంత్రి వర్గం పనితీరు,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలు,ప్రభుత్వ పనితీరు నచ్చి ఇతర పార్టీల నుండి తమ పార్టీలోకి చేరుతున్నారని,వారి నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెడుతుందని అన్నారు.

అదే విధంగా బిసి రిజర్వేషన్ ల కోసం ఢిల్లీ స్థాయిలో కూడా కాంగ్రెస్ పోరాటం చేసిందని,ఆ బిల్లు పార్లమె ంటులో ఆమోదం పొందేవరకు తమ నాయకుల పోరాటం ఆపదని అన్నారు.మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని,దేశంలో అన్ని కులాలు,మతాలు కలిసిమెలసి జీవించాలనెదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని,వచ్చిన వారందరు పార్టీలోని నాయకత్వంతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు ప్రతీఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రఫిక్,నరేష్,గణేష్ టెంపుల్ కమిటీ మెంబర్ మల్లేష్ ,నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలి ఎద్దు మృతి





**బషీరాబాద్ ఆగస్టు11ప్రజా జ్యోతి** ఎడతెరిపి లేకుండా మూడు రోజుల నుంచి భారీ వర్షానికి ఇల్లు పైకప్పు కూలి కాడే ఎద్దు మృతి చెందిన సంఘటన గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామానికి చెందిన రైతుమహమ్మద్ తనఇంట్లోని కాడెద్దును కట్టేసి ఉంచాడు ఆదివారం రోజు భారీ వర్షం కురిసింది ఈ భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఒకేసారి ఎద్దుపై పడటంతో ఊపిరాడక శిథిలాలకింద నలిగిపోయిఎద్దు మృత్యువాత పడింది, మృతి చెందిన ఎద్దు విలువ రూపాయలు 60 వేల వరకు ఉండవచ్చని తెలిపారు. నాకు రెండు కాడెద్దులు ఉన్నాయి వ్యవసాయం చేసుకొని జీవనం గడిపేది ఇప్పుడు భారీ వర్షానికి ఇల్లు కూలి కాడెఎద్దు మృతి చెందడంతో నాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది నేను వ్యవసాయం చేసుకోవాలంటే నాకు ఇంకొక కాడే ఎద్దు కావాలి కాబట్టి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు మహమ్మద్ కోరుతున్నారు.

## పరిగి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి





**పరిగి, ఆగష్టు 11 (ప్రజాజ్యోతి) :**జిల్లా ఎస్పీ కె. నారా యణ రెడ్డి వార్షిక తనిఖిలో భాగంగా సోమవారం పరిగి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. పరిగి సర్కిల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం పరిగి సర్కిల్ కార్యాలయ రికార్డులను అలాగే కేసు ఫైళ్లను పరిశీలించారు. ఈ వార్షిక తనిఖికి పరిగి డియస్పి యన్. శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి తోపాటు సర్కిల్ కి చెందిన యస్.ఐ లు బి. మోహన్ క్రిష్ణ యస్.ఐ పరిగి, సి. హెచ్. భరత్ కుమార్ రెడ్డి యస్.ఐ. చెన్ గోముల్, రమేశ్ యస్.ఐ. కుల్కచెర్ల, వి. వసంత్ జాదవ్ దోమ యస్.ఐ పాల్గొన్నారు.

# కొండా పూర్ కరసేవకుల స్థూపం నుండి ర్యాలీ



**ఘట్ కేసర్, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి)** ఘట్కేసర్ మున్సిపాలిటీ యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగాయాత్ర లో బాగంగా సోమవారం కోండాపూర్ కరసేవకులస్థూపం నుండి ర్యాలీగా వెళ్లారు, ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ అధ్యక్షులు హనుమాన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మరియు సినియర్ నాయకులు రామ తిర్థా, రవికాంత్ రెడ్డి,నరేష్ యువమోర్చ నాయకులు సురెందర్, అనిల్ గౌడ్, ఆనంద్ తదితరులుపాల్గోన్నారు .

## క్లినిక్ మెడికల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ జాటావత్ రవి నాయక్

### బిజెపి సీనియర్ నాయకుడు మేఘావత్ రవీందర్ నాయక్





**మహేశ్వరం, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సి పాలిటీలో కెఎస్బి సూర్య డాక్టర్ కొత్తగా క్లినిక్ మెడికల్ (ఫార్మసీ) ఓపెన్ సందర్భంగా ముఖ్యఅతిథిగా హర్షగూడ మాజీ ఉపసర్పంచ్ జాటావత్ రవి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు మేఘావత్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ నాయక్, హర్షగూడ మాజీ యూత్ అధ్యక్షులు ఇస్లావత్ విజయ పవర్, హర్షగూడ యూత్ క్లబ్ మాజీ కోశాధికారి జరుపుల శివకుమార్ నాయక్ పాల్గొని డాక్టర్ సూర్య నాయక్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించిన హర్షగూడ మాజీ సర్పంచ్ వి పాండు నాయక్

### ఉపసర్పంచ్ జే రవి నాయక్



**మహేశ్వరం, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ హర్షగూడ గ్రామంలో బంజారా ప్రజలు మేరమ్మ యాడి మరియు సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులతో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఉప సర్పంచ్ జే రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్షగూడ మాజీ సర్పంచ్ వి.పాండు నాయక్ , ఉప సర్పంచ్ జే.రవి నాయక్, మాజీ వార్డు సభ్యులు రవి నాయక్, దేసిరామ్ యూత్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ రమేష్ రాథోడ్, యూత్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ నాయక్, యూత్ సభ్యులు రమేష్ రాథోడ్ ,సాయికిరణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు 2 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప,ఎంఏ వాజీద్, గోగ్గుల పార్వతి,కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనం గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద 2 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు..ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి ,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజా నర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మక్త వెంకటాపూర్‌లో ఘనంగా బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలు





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 11 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో గ్రామ దేవత శ్రీ బంగారు మైసమ్మకు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. జరిగింది.గ్రామంలోని మహిళలు వండిన అన్నంతో పాటు పాలు,పెరుగు,బెల్లం, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలతో చేసిన బోనాన్ని తమ తల పై పెట్టుకుని,డప్పు వాయిద్యాలతో,ఆటగాళ్ళను తోలుకొని బంగారు మైసమ్మ తల్లి గుడికి వెళ్లి,బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచి గుళ్లో దేదీప్యమానంగా అలంకరించి ప్రతి ఒక్కరూ మొక్కులు చెల్లించుకుంటారు. యువతి,యువకులు ఆట,పాటలతో పోతారాజుల విన్యాసాలతో బండ్లు,బోనాల ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిపించి,ప్రజలను సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా శ్రావణమాసం మూడో సోమవారం రోజు గ్రామ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటూ తమ యొక్క కోరికలు తీర్చే అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిటిఓ రామచందర్,మండల నాయకులు రాందాస్ నాయక్, అశోక్,వెంకట్,కృష్ణ ముదిరాజ్,శంకర్ తదితరులు పాల్గొని బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

# నులిపురుగుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి) :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగుల నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, డాక్టర్లు మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, డాక్టర్లు డి.మౌనిక, సుజిలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శిశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



## వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

కలెక్టరేట్, మహేశ్వరం, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి) ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.వేదికను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. వేడుకల్లో శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ సునీల్ కుమార్,

జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని విభాగాల్లో ముందుండాలి

### కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఆగష్టు 11(ప్రజా జ్యోతి) మహిళ సాధికారిక అనేది స్త్రీల హక్కులు అవకాశాలు మరియు సమానత్వాన్ని పెంపొందించే ప్రక్రియ అని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్న వ్యాఖ్యానించారుసూరారం కాలనీ సుందర్ నగర్ లో మహిళా ఎంపవర్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలు విద్య ఆర్థిక స్వయం సమృద్ధి రాజకీయ మరియు సామాజిక న్యాయం వంటి రంగాల్లో మెరుగుపరుచుకోవాలని అదే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు..ఈ కార్యక్రమంలో సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ దాక్షాయిని మరియు స్థానిక మహిళ నాయకురాలు స్థానిక మహిళలు విద్యార్థినిలు చాలామంది పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యత

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి ఆహ్వానాలు



కుత్బుల్లాపూర్ ఆగష్టు 11(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక`వర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువ కులు, మహిళలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. బౌరంపేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల బాబు పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ పూల బోకె ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్



కుత్బుల్లాపూర్ ఆగష్టు 11(ప్రజా జ్యోతి) హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది.ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు మరియు తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్తుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, మరియు ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.

# కాలనీ అభివృద్ధి పనులకు కృషి



### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి మనసురాబాద్ డివిజన్ పరిధిలోని మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా అకాల వర్షాల కారణంగా పలు కాలనీలలో ఆయా కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి స్థానికంగా ఉన్న సమస్యలను పాదయాత్ర ద్వారా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సరస్వతి నగర్ కాలనీలో మురుగునీటి ప్రవాహం సక్రమంగా సాగక, కాలనీలోని నాలాల్లో సిల్ట్ పేరుకుపోయి, ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని మరియు స్థానికుల అవసరాల మేరకు సీ.సీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. చింతలకుంట దర్గా, సరస్వతి నగర్ ఎస్ ఎన్ ఆర్ అపార్ట్మెంట్ రోడ్డు నుండి మన్సూరాబాద్ పెద్ద చెరువు మెయిన్ గేట్ వరకు రోడ్డు విస్తరణ పనులకు కృషి చేస్తానని అన్నారు.అదే విధంగా, సరస్వతి నగర్ కాలనీ, వినాయక్ నగర్ సహా పరిసర ప్రాంతాల్లో డ్రైయినేజీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. డివిజన్ లో శాశ్వత సౌకర్యాల కోసం కాలనీ సంక్షేమ సభ్యులతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి సంబంధిత అధికారులకు సమాచారాలను చేరవేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు శేఖర్ రెడ్డి, వేమారెడ్డి, జంకిలాల్, దయాకర్ రెడ్డి, శంకర్, నరేష్, శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు మునగాల హరీష్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.



తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 11(ప్రజాజ్యోతి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.ఎఐసిసి తెలంగాణ ఇంఛార్జ్ సెక్రటరీ విశ్వనాథన్ తో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే,షేక్ పేట్ డివిజన్ పరిధిలోని నాయకులు,కార్యకర్తలకు సోమవారం దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు ప్రతీ ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఓటర్లకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,ప్రవేశపెడుతున్న పథకాలను వివరించి తమ విలువైన ఓటును కాంగ్రెస్ కె వేసే విధంగా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమమే మన అభ్యర్థి గెలుపుకు కారణం అవుతుందని అన్నారు.

## వినాయక హిల్స్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎఐసిసి కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి






**మహేశ్వరం, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ మరియు 26వ డివిజన్ లోని వినాయక హిల్స్ ఫేస్ 2 లో ఉన్న అటువంటి సమస్యలను ఎఐసిసి కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. తక్షణమే కమిషనర్ స్పందించి అధికారులను కాలనీలోకి పంపించి సమస్యలను చూసి పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీ వాసులతో మాట్లాడుతూ శాశ్వత పరిష్కారానికి మెట్టు వేస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక హిల్స్ ఫేస్ 2 కాలనీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్, జెనరల్ సెక్రటరీ శంకర్ నాయక్ ,శర్మ, భారత్, మురళీధర్ రావు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సుధాకర్ గుప్త, మల్లారెడ్డి వెంకట్ రెడ్డి, మధుర నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కామిక్ కాన్ ఇండియా సీజన్ ప్రారంభానికి అంతా సిద్ధం

**బంజారాహిల్స్,ఆగస్టు11(ప్రజాజ్యోతి) :** భారతదేశపు అతిపెద్ద పాప్ కల్చర్ వేడుక అయిన కామిక్ కాన్ ఇండియా తన 13వ ఎడిషన్, 2025 26 సీజన్‌ను ప్రారంభించడానికి సిద్ధమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సోమాజిగూడ లో మాట్లాడుతూ ఈ సీజన్ అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని అన్నారు. కామిక్ కాన్ ఇండియా చాలా నెలల పాటు దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో జరుగుతుంది. ఇందులో కామిక్స్, కాస్‌ప్లే, గేమింగ్, సినిమాలు, టీవీ షోలు, యానిమే ఇతర పాప్ కల్చర్ అంశాలను ఒకేచోట చేర్చి అభిమానులను అలరిస్తారు. ప్రత్యేకమైన స్టాండ్-అప్ కామెడీ, మ్యూజిక్ షోలు ఆస్వాదించవచ్చు. అంతేకాకుండా, మార్కెట్‌లో కొత్తగా విడుదలయ్యే వస్తువులను కొనుగోలు చేయవచ్చు. ఇంటరాక్టివ్ ఫ్యాన్ జోన్స్‌లో పాల్గొని, దేశంలోనే అత్యుత్తమ కాస్‌ప్లేయర్లను చూసే అవకాశం కూడా లభిస్తుంది. ఇదంతా అభిమానులకు ఒక గొప్ప అనుభూతినిస్తుందన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాప్ కల్చర్ స్టార్లు, భారతదేశంలోని గొప్ప కాస్‌ప్లేయర్లు, ఉత్తేజపరిచే ఈ-స్పోర్ట్స్ పోటీలు, ప్రత్యేకమైన ప్యానెల్ డిస్కషన్స్, లాంచ్‌లు ఇలా చాలా అంశాలు ఈ సంవత్సరం కామిక్ కాన్‌లో ఉంటాయన్నారు.

# దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలి

- శంషాబాద్‌లో భారీ ర్యాలీ
- డాక్టర్ల ర్యాలీకి మద్దతు పలికిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు
- శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కు వినతిపత్రం అందించిన శంషాబాద్ డాక్టర్స్ బృందం
- ఆసుపత్రులపై డాక్టర్లపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదు
- ప్రతి డాక్టర్ పేషెంట్ కాపాడాలనే వైద్యం చేస్తారు
- పేద ప్రజలకు వైద్యం అందించేందుకే శంషాబాద్ లో ఆసుపత్రి నెలకొల్పాం
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శంషాబాద్ డాక్టర్స్ బృందం










**రాజేంద్రనగర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ శంషాబాద్ డాక్టర్ల సబృందం డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని లీమ్స్ ఆసుపత్రి పై రోగి బంధువుల దాడిని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో సోమవారం శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు మద్దతు పలికారు. ర్యాలీ అనంతరం శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కు వినతిపత్రం అందజేశారు. శంషాబాద్ మదనపల్లి తండా చెందిన లక్ష్మీ అనే మహిళ కిడ్నీ వ్యాధితో బాధపడుతుందని వివిధ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇటీవల ఐ రిస్క్ తో లిమ్స్ ఆస్పత్రిలో చేరిన లక్ష్మికి శస్త్ర చికిత్స నిర్వహించాలని రెండు రోజుల తర్వాత మృతి చెందిందని అన్నారు. క్రిటికల్ కండిషన్లో ఆమె ఆసుపత్రిలో చేరిందని అయితే వైద్యుల నిర్లక్ష్యం తోనే మహిళ మృతి చెందని మహిళ బంధువులు ఆసుపత్రి పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారని దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డాక్టర్స్ బృందం డిమాండ్ చేసింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ ఐ రిస్క్ లో ఉందని తెలిసిన కుటుంబ సభ్యులకు తెలిపిన, అయినా ఆమెకు ఇన్ఫెక్షన్ ఎక్కువై డాక్టర్లు ఎంత ప్రయత్నించినా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందన్నారు. అక్కడ ఉన్న డాక్టర్లపై ఆసుపత్రి పై మృతురాలి బంధవులు దాడి చేయడం జరిగిందన్నారు. ఇలా ఆస్పత్రులపై డాక్టర్లపై దాడులు చేస్తుంటే ఇక నుంచి వైద్యం ఎలా చేయగలుగు తామన్నారు. ఇలాంటి దాడులు సమాజానికి మంచిది కాదన్నారు. ఏ డాక్టర్ అయినా పేషెంట్ ను కాపాడాలని వైద్యం చేస్తారు కానీ, చనిపోవాలని ఎవరు చేయరు అన్నారు. శంషాబాద్ అంటేనే గ్రామీణ ప్రాంతం నుంచి ఎక్కువగా పేషెంట్లు వస్తూ ఉంటారని వారికి తక్కువ ధరలకే నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే శంషాబాద్లో ఆసుపత్రులు నెలకొల్పామన్నారు. ఇలాంటి ఘటనలో మరోసారి పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

డాక్టర్లపై ఆసుపత్రి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ తరఫున బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ లోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవో పేతంగా రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు



**శామీర్ పేట్, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి)** శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు వేద పండితులుమంత్రోచ్ఛరణల మధ్య వైభవోపేతంగా నిర్వహించారు. సోమవారం శామీర్ పేట్ మండలం తుంకుంట మున్సిపల్ పరిధిలోని గాయత్రి మహా క్షేత్రంలో శ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఆరాధనోత్సవాలు ఆలయ వ్యవస్థాపకులు, వాక్‌బ్రహ్మ, శిశ్యజనోద్ధారక, రాఘవేంద్ర స్వామి ఉపాసకులు డాక్టర్ ఎస్ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆరాధన ఉత్సవాలలో ఈరోజు ముఖ్యమైన రోజు అని తెలిపారు. స్వామి వారు బృందావనం నుంచి బయటకు వచ్చి భక్తులకు ఆశీస్సులు అందించిన రోజని చెప్పారు. వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రధానార్చకులు రాఘవేంద్ర పండితుడు స్వామివారికి ఉదయం నుంచి మలరాధన నిర్మాల్య విసర్జన, ఫలపంచామృత అభిషేకం, పాదపూజ, కనకాభిషేకము, తులసి అర్చన,

హస్తోదకం, తీర్థప్రసాద వితరణ, భోజన కార్యక్రమం, సాయంత్రం పల్లకి సేవా, రథోత్సవం, అష్టావధానసేవ, మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలోమండల భక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లి పాత తండాలో నీటి సమస్యతో ప్రజలు అవస్థ

**గత ఆరు నెలలుగా నల్ల నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు**

**నీటి ట్యాంకర్ల కొనుగోలు, వర్షపు నీటితోనే కాలం ఎల్ల తీస్తున్న తండావాసులు**

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**నల్ల నీళ్లు రాకుంటే నీళ్లు కొనుక్కొని వాడుకోవాలంటున్న పంచాయతీ అధికారులు**




రాజేంద్రనగర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) గత ఆరు నెలలుగా నల్లా నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పంచాయతీ అధికారులు మాత్రం పట్టినట్టు వ్యవహరిస్తున్న ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి పాత తండాలో చోటుచేసుకుంది.ప్రభుత్వాలు మాత్రం ఇంటింటికి నల్ల నీటి ద్వారా మిషన్ భగీరథ పథకంలో నీటిని అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న అది ఆచరణలో మాత్రం కనిపించడం లేదు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి పాత తాండ గ్రామ పంచాయతీలోని మూడో వార్డులో గత ఆరు నెలలుగా నల్ల నీళ్లు రావడంలేదని ప్రజలు అనేకమార్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తాండావాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీళ్లు రావడం లేదని పంచాయతీ అధికారులను అడిగితే నీళ్లు రానప్పుడు ట్యాంకర్లు కొనుక్కొని వాడుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు అన్నారు. నల్ల నీళ్లు రాకపోవడంతో నిత్యం వాడుకోవడానికి నీళ్లు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఐదు కుటుంబాలు కలిసి ఒక వాటర్ ట్యాంకును కొని వాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. కనీసం బాత్రూంకు వంట చేసుకోవడానికి కూడా నీళ్లు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షం పడితే రేకులపై నుంచి వచ్చిన వాన నీటిని బకెట్లలో డ్రమ్ముల్లో నింపుకొని వాడుకుంటున్నామన్నారు. అనేకమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశామని ఎప్పుడు కూడా వచ్చి పరిశీలించ లేదన్నారు. గ్రామంలో నల్లలు ఇప్పే వాటర్ మాన్ ను అడిగితే నాకు ఏమీ తెలియదని చెప్పి తప్పించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పై అధికారులు మదనపల్లి పాత తాండ గ్రామంలో పర్యటించి నీటి సమస్య లేకుండా చేయాలని తాండావాసులు వేడుకుంటున్నారు.



# నాలాలకు శాశ్వత పరిష్కారం చేయాలి

**ఎస్ఎన్డిపి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**





మహేశ్వరం, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి) నాలాలకు శాశ్వత పరిష్కారం చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథుల నగర్ లో నిలిచిపోయిన ఎస్ఎన్డిపి పనులను అధికారులతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మునిసిపాలిటీ, తుక్కుగూడ మున్సిపాలిటీల నాలాలకు శాశ్వత పరిష్కారం చెయ్యాలని గత ప్రభుత్వంలో 150 కోట్ల నిధులను మంజూరు చేయించి దాదాపు 80% పనులను పూర్తి చేయించి నాలాల పరిసర ప్రాంత ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలిగించిన సబితా ఇంద్రారెడ్డి కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ కొలువు తీరిన వెనువెంటనే గత ప్రభుత్వంలో సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించిన నిధులను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులను రద్దు చెయ్యడంతో నిలిచిపోయిన 20% శాతం పనులు, పనులు నిలిచిపోవడంతో ఇబ్బంది పడుతున్న నాలాల పరిసర ప్రాంత ప్రజలు నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలనంటే రద్దుచేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అలాగే రెండో విడత పనులను వెంటనే ప్రాంభించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముంపు ప్రాంత ప్రజలు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు..



# మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు.



తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 11(ప్రజా జ్యోతి) న్యూ బోయినపల్లి కడక్ పురలోని హాజ్రాత్ సయ్యద్ మిస్కిన్ షా ఖాద్రి దర్గా ఉర్సు ఉత్సవాలు సయ్యద్ అథెర్ దర్గా చోటు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ లు ముఖ్య అతిధులుగా హాజరై చాదర్ సమర్పించి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ ఉపాధ్యక్షులు మాట్లాడుతు ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకలు అని,ఇలాంటి ఉత్సవాలలో హిందు,ముస్లీంలు సోదరబావంతో కలసి మెలసి పాల్గొంటు హిందు,ముస్లిం బాయ్ బాయ్ అనే నినాదానికి నిదర్శనంగా నిలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు అన్వర్ సబ్రి,ఇర్ఫాన్ సబ్రి,మహమ్మద్ ఐజాజ్ షాఖాద్రి ,హస్మత్ హుస్సేన్,సయ్యద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# కన్న తల్లి జ్ఞాపకార్థం కుమారుల అన్నదానం

**ఆశ్రమంలో అన్నదానం చేసిన కుడుముల పద్మమ్మ గౌడ్ కుమారులు**

**అన్నదానం ప్రారంభించిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్**



నందిగామ, ఆగస్ట్ 11(ప్రజాజ్యోతి): నందిగామ మండలం తాళ్లగూడ గ్రామానికి చెందిన కుడుముల పద్మమ్మ గౌడ్ జ్ఞాపకార్థం షాద్ నగర్ బైపాస్ రోడ్డు లోని అనాధాశ్రమంలో పద్మమ్మ గౌడ్ కుమారులు హరివిరన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నందిగామ మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. తల్లి జ్ఞాపకార్థం అన్నదానం చేసిన హరివిహార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేష్, రవీందర్, శ్రీకాంత్, శ్రీశైలం, సాయికృష్ణ గౌడ్, అభి గౌడ్, అరవింద్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వైకుంఠ రథం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సీఐ



**చేవెళ్ల ఆగస్టు 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డులో సోమవారం నూతన వైకుంఠ రథాన్ని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ వెంకటేశం, సీఐ భూపాల్ శ్రీధర్ ప్రారంభించారు. కందవాడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు శేరి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు దశరథ్ రెడ్డి, బాల్ రెడ్డి గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం నూతన వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం వైకుంఠ రథం ఏర్పాటు చేసిన దశరధి రెడ్డి బాల్రెడ్డి లను కమిషనర్ సిఐ అభినందించారు. అనంతరం వైకుంఠ రథానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ పునర్నిర్మాణమే ఏబీవీపీ లక్ష్యం

**ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్**

**ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యవర్గం ఎన్నిక, నగర అధ్యక్షులుగా శివకుమార్, కార్యదర్శి హారిక**



**చేవెళ్ల ఆగస్టు 11(ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంతో పాటు జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా ఏర్పడిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ అన్నారు. సోమవారం ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నగర సభను నిర్వహించారు. చేవెళ్ల నగర నూతన కార్యవర్గ ఎన్నికను నగర కార్యదర్శి కురువ మహిపాల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత అనే మూడు పదాలను వేదాలుగా భావిస్తూ దేశంలోనే అతి పెద్ద విదార్థి సంఘంగా పనిచేస్తున్న ఏబీవీపీకి దేశ సమైక్యత, జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యమన్నారు.




ఏబీవీపీ 1949 జూలై 9 న ఏర్పడి 75 సంవత్సరాలు దేశంలో విద్యార్థుల సమస్యలపై విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ఒదన్నారు. ఏబీవీపీ ఎంతోమంది నాయకులను తయారు చేసిందని గుర్తు చేశారు.

**నూతన నగర కార్యవర్గం ఎన్నిక**

ఏబీవీపీ నగర అధ్యక్షులుగా శివకుమార్, నగర కార్యదర్శి హారిక, ఉపాధ్యక్షులు హర్షిత అనిల్ హరికృష్ణ మహేశ్వరి సంయుక్త కార్యదర్శిగా శిరీష వివేకానంద ఆకాష్ ప్రశాంత్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ జైపాల్ మని చందన్ కన్వీనర్ మల్లేష్ వెంకటేష్ అక్షయ గర్ల్స్ కన్వీనర్ పావని ప్రవళిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ సందీప్ నజర్ అక్షిత శ్రావణి లావణ్య ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



**యాచారం, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):** "నాకు నీవు రక్ష, నీకు నేను రక్ష మనమంతా కలిసి దేశానికి రక్ష" అంటూ రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకున్నారు. సోమవారం పుడమి హైస్కూల్లో, జోవియల్ హైస్కూల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మవిశ్వాసం, అనురాగం, అనుబంధంలో ఇలా వెలకట్టలేని విలువలకు రక్షాబంధన్ ఓ ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారన్న బలమైన విశ్వాసానికి రక్షణగా ఉండాలన్న సోదరీ సోదరుల మధ్య అనుబంధాలను రక్షాబంధన్ గుర్తు చేస్తుందన్నారు. విద్యార్థులు సమాజం గర్వించేలా ఉన్నతంగా చదివి మన అన్న భావనతో సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, వీశంశెట్టి సంతోష్ గుప్తా, తలారి మహేందర్ పాల్గొన్నారు.

# తలసేమియా, టిఎస్ సిఎస్‌ను సందర్శించిన ఏడబ్ల్యూఎస్ ఆఫ్ఘనిస్తాన్

**టిఎస్ సిఎస్ అధునాతన వైద్య సేవలను ప్రశంసించిన ఏడబ్ల్యూఎస్ ఆఫ్ఘనిస్తాన్ బృందం**



**హైదరాబాద్, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి) :** నగరంలోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ(టిఎస్ సిఎస్) వేదికను ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన అట్టా వెల్ఫేర్ ఫౌండేషన్(ఏడబ్ల్యూఎస్) ఆధ్వర్యంలోని వైద్యులు, దాతల బృందం సోమవారం సందర్శించి సంస్థ సేవలను ప్రశంసించినట్లు టిఎస్ సిఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు, ముఖ్యంగా తలసేమియా బాధితులకు ఆఫ్ఘనిస్తాన్‌లో ఇలాంటి సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ బృందం ఇక్కడ సందర్శించిందని తెలిపారు. టిఎస్ సిఎస్ ఆధ్వర్యంలో అధునాతన మౌలిక సదుపాయాలతో అందిస్తున్న విశేష సేవలను ఈ బృందం అభినందించి, రోగులకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వ్యక్తుల ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగు పరచడంలో రెండు సంస్థల ఉమ్మడి నిబద్ధతను ఈ సందర్శన చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ రతి, వైస్ ప్రెసిడెంట్ రత్నవల్లి, సీఈఓ, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్ పాల్గొన్నారు.

# బిజెపితోనే కలిసి నడవాలి

**మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి**



**ఘట్ కేసర్, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి)** సొసైటీ బ్యాంక్ డైరెక్టర్, సీనియర్ నాయకులు చందుపట్ల ధర్మారెడ్డి ని ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలి శారు,బిఆర్ఎస్ పార్టీ రాజీనామా గురించి మరియు భారతీయ జనతా పార్టీ తో కలిసి నడవాలని అయన ఆహ్వానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర భవిష్యత్ బీజేపీతోనే సాధ్యమవుతుందని.రాష్ట్రములో రోజు రోజు కు బిజెపి కి విశేష ఆదరణ పెరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం పాత్ర ఉందని,పార్టీలకు అతీతంగా మోదీ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించిందని చెప్పారు.సబ్ కా సాత్..సబ్ కా వికాస్..సబ్ కా విశ్వాస్ నినాదం తో ముందుకు నడవాలని బీజేపీలోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాస్ ఫౌండేషన్‌కు విశేష స్పందన

**అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి రామకృష్ణ**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):** గ్రామీణ వికాస్ ఫౌండేషన్ (ఈ జి వి ఎఫ్) కు గణనీయమైన మద్దతును అందించారు. గ్రామీణ అభ్యాసం మరియు సాధికారతను బలోపేతం చేయడానికి ఎస్ బి ఐ కంప్యూటర్, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం,జీవశాస్త్ర ప్రయోగశాలల ఏర్పాటుతో సహా 50 లక్షల విలువైన విద్యా మౌలిక సదుపాయాలను విరాళంగా ఇచ్చింది. 2015లో స్థాపించబడిన ఇజివిఎఫ్ వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సమాజ సాధికారత ద్వారా స్థిరమైన గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఒక మార్గదర్శక లాభాపేక్షలేని సంస్థ.ఈ కార్యక్రమంలో సెట్టి మాట్లాడుతూ... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు నికర లాభంలో 1% సి ఎస్ ఆర్ కి కేటాయించాలని ఆదేశించినప్పటికీ, ఎస్ బి ఐ చాలా కాలంగా ఈ రంగంలో అగ్రగామిగా ఉందని, అటువంటి మార్గదర్శకాలను ప్రవేశ పెట్టడానికి చాలా కాలం ముందే సాధారణ సి ఎస్ ఆర్ కార్యకలాపాలను ప్రారంభించిందని నొక్కి చెప్పారు. ఎస్బిఐ యొక్క సి ఎస్ ఆర్ వ్యూహం రెండు-కోణాల విధానాన్ని అనుసరిస్తుంది ఎస్బిఐ ఫౌండేషన్ దాని 17 సర్కిల్‌ల ద్వారా ఎస్బిఐ ఫౌండేషన్ కింద, ప్రస్తుతం 11వ సంవత్సరంలో ఉన్న యూత్ ఫర్ ఇండియా ఫెలోషిప్ వంటి ప్రభావవంతమైన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక వ్యవస్థాపకులుగా సేవలందిస్తున్న 80 నుండి 100 మంది యువకులను ఎంపిక చేస్తాయి. గ్రామ సేవా కార్యక్రమం సమగ్ర గ్రామ అభివృద్ధిని ప్రోత్స హిస్తుంది, అయితే వికలాంగుల కోసం ఎక్సలెన్స్ సెంటర్ ఉద్యోగ,నిరుద్యోగ వ్యక్తులకు నైపుణ్యం పెంపొందించడం,మద్దతు ద్వారా సాధికారత కల్పిస్తుంది.తన సర్కిల్‌ల ద్వారా,ఎస్బిఐ ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం,గ్రామీణాభివృద్ధి అంతటా దేశవ్యాప్త సి ఎస్ ఆర్ కార్యక్రమాలను



చేపడుతుంది. స్థానిక ఉపాధిని పెంచడానికి బ్యాంక్ అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పి హెచ్ సి లు) దత్తత తీసుకుంది, పాఠశాల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసింది,గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలలో పెట్టుబడి పెట్టింది.ఈ ప్రయత్నాలు సమ్మిళిత మరియు స్థిరమైన అభివృద్ధికి ఎస్బిఐ యొక్క లోతైన నిబద్ధతను ప్రతిబింబి స్తాయి.ప్రయోగశాల పరికరాలతో పాటు, సేంద్రీయ వ్యవసాయం మరియు గ్రామీణ వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి క్షేత్ర శిక్షణ,సమాజ నిశ్చితార్థానికి మద్దతు ఇవ్వడానికి రెండు ఇ-వాహనాలను అందించనున్నట్లు సెట్టి ప్రకటించారు.విలువ ఆధారిత విద్యకు కేంద్రమైన వికారాబాద్‌లోని గింగుర్తిలోని సాందీపని గురుకుల్ - సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి మరియు ఆచరణాత్మక అభ్యాసం శాస్త్రీయ అన్వేషణను మెరుగుపరచడానికి అల్-ఎనేబుల్డ్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి మద్దతు పొందింది.హృదయపూర్వక సంజ్ఞలో, ఎస్ బి ఐ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి సూర్య, మెదక్ వికారాబాద్ జిల్లాల నుండి స్వయం సహాయక బృందాలకు అవసరమైన కిరాణా సామాగ్రి, కుట్టు యంత్రాలు,గృహోపకరణాలను విరాళంగా ఇచ్చారు. గ్రామీణ కుటుంబాలు మరియు బలహీన వర్గాలతో కూడిన ఈ సమూహాలు, సేంద్రీయ వ్యవసాయం చేతితో తయారు చేసిన సబ్బులు, డిటర్జెంట్లు, మూలికా ఉత్పత్తులు మరియు ఔషధ వస్తువుల ఉత్పత్తి ద్వారా స్థిరమైన జీవనోపాధిలో నిమగ్నమై ఉన్నాయి.ఈ సి ఎస్ ఆర్ చొరవ భారతదేశంలోని అతిపెద్ద బ్యాంకు,దాని అత్యంత ప్రభావవంతమైన అట్టడుగు సంస్థలలో ఒకదాని మధ్య అర్థవంతమైన సహకారాన్ని సూచిస్తుంది స్వయం సమృద్ధిగల, జ్ఞానోదయ గ్రామీణ భారతదేశం యొక్క దార్శనికతలో ఐక్యమైంది.

## వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి

**బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు**




**రాజేంద్రనగర్, ఆగష్టు 11 (ప్రజా జ్యోతి)** కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమాలు నిర్వహించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు.

సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఓ హోటల్ సమావేశ మందిరంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమితి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదలకు చేసిందేమీ లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశసంపదను దోచి పెడుతున్నదన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 000 ఇస్తామన్న పథకాన్ని హామీని వెంటనే అమలు పరచాలన్నారు. ఎన్నికల హామీలను అమలు పరచకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. కాంతయ్య ప్రసంగిస్తూ డిమాండ్స్ సాధనకై సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోతె లింగారెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, బుద్ధులజంగయ్య, సృజన్ కుమార్, యేసయ్య, బాబు, లక్ష్మయ్య, బల్గురి నరసింహ, పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మ శాలి సంఘం ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు



**ఘట్ కేసర్, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి)** వారసి గూడ పద్మ శాలి సంఘం ఉపాధ్యక్షులు కల్లేపల్లి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, పద్మ శాలి సంఘం అధ్యక్షులు గోలి జనార్ధన్, గౌరవ అధ్యక్షులు బొమ్మ నరేందర్,ప్రధాన కార్యదర్శి అలీ గోవింద్ న్యాయవాది సంతోష్, సీనియర్ పా త్రికేయులు అంకం మురళి ధర్, కోశాధికారి బొమ్మ శ్రీధర్, చింత కింది సుజాత, దూస లక్ష్మి బాయి ఎ నుగుందుల శారద లు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు,

## ఘనంగా సన్నీ డెంటల్ క్లినిక్ ప్రారంభం

**ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ పరిధిలోని గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్నీ డెంటల్ క్లినిక్‌ను ముఖ్య అతిధిగా వీచ్చేసిన ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రాజు హెచ్ఆర్ ఎమ్ డి స్,డాక్టర్ అశ్విని బిడిఎస్ లను అభినందించారు.ఇలాంటి ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంతో కూడిన,నాణ్యమైన వైద్యం అందించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్,హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రాజు హెచ్ఆర్ ఎమ్ డి స్,డాక్టర్ అశ్విని బి డి ఎస్, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షంత తీవ్ర ఇబ్బందులు గురైన వాహనదారులు





**యాలాల్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా యాలాల మండలం అగ్గనూర్ పత్తి మిల్లు దగ్గర ఆదిమడుగు వాగు పొంగి పొర్లుతుండగా వాహనదారులకు విద్యార్థులకు రోజు కూలిలకు ఇబ్బంది జరగడంతో యాలాల మండలం ఎస్సై విటల్ అ స్థలాన్ని కి చేరుకొని వాహనదారులకు పాఠశాల విద్యార్థులకు మరియు మిగతా ప్రజలకు సురక్షంగా పంపియడం జరిగింది ఆ స్థలంలో ఉన్న ప్రజలు ఎస్సై విటల్ కు పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలపడం జరిగింది

## భక్తి శ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే పండుగ తీజ్

**తీజ్ (మొలకల) పండుగలో పాల్గొన్న హర్ష గూడ మాజీ ఉపసర్పంచ్ జటావత్ రవి నాయక్**



మహేశ్వరం, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి) భక్తి శ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ అని హర్ష గూడ మాజీ ఉపసర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ హర్షగూడ గ్రామంలో మా బంజారాలు ఎంతో, భక్తి శ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే పండుగ తీజ్ ( మొలకల) పండుగ, ఈ పండుగను మేరమ్మ యాడి, సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హర్ష గూడ మాజీ ఉపసర్పంచ్ జటావత్ రవి నాయక్, 8వ వార్డ్ నెంబర్ మూడవత్ మంగమ్మ దేవుజ నాయక్, హర్షగూడ మాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇస్లావత్ విజయ్ పవార్, శ్రీకాంత్ పవర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**తూముకుంట మున్సిపాల్ కమిషనర్ ఎమ్.ఎన్.ఆర్. జ్యోతి**



శామీర్ పేట్, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి) ఇంటి పన్నును సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎమ్ ఎన్ ఆర్ జ్యోతి తెలిపారు.సోమవారం తూముకుంట పురపాలక సంఘం కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, మరియు బిల్ కలెక్టర్ లతో వివిధ అంశాల పై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, టౌన్ ప్లానింగ్ అంశాలు, శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ, ప్రయివేట్రెసిడెన్సియల్ పాఠశాలలో, మరియు అంగన్వాడీ కేంద్రాలలో మౌళిక వసతుల కల్పనలపై తగు సూచనలు చేశారు.సకాలంలో ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ లు, ఇతర పన్నులు చెల్లించి తూముకుంట మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలనీ ఆమె తెలిపారు. బహిరంగ ప్రదేశాలలోతో పాటు చెరువుల్లో చెత్త వేసినా భారీ జరిమానా విధించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అదేవిధంగా ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్లను త్వరగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## బీపీ మండల్ జయంతి ఉత్సవంలో

# ఎంబీసీ చైర్మన్ జేరుపాటి జైపాల్



**తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు**

శేరిలింగంపల్లి,ఆగస్టు11(ప్రజాజ్యోతి): మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ ద్వారా బీపీ మండల్ చిత్రపటానికిఘనంగా నివాళు లు అర్పించారు.బిపి మండల్ జయంతి వారో త్సవాలు జరుపుకుంటున్న క్రమంలో సోమవారం లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ బి పి మండల్ చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతోపూలతో సత్కరించి గొప్పగా నివాళులర్పించారు బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలి అని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళులర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయా లని డిమాండ్ చేయడం జరిగింది పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీ లం దరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమా జంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాల్లు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయ అధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం మరియు అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలి ఉద్యమంతో అధికారం సాధించాలి అప్పుడే మన సమస్యలు తీరగలని పేర్కొన్నారు.బిసి ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రవర్ణ ముఖ్యమంత్రి నిర్ణయాలతో అధికారం తీసుకొని బీసీల సంక్షేమం దృష్ట్యా అన్ని విధాల బీసీలకు సహాయం చేస్తున్నారని ఈ మధ్యనే శ్రీహరి కి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది.బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తాను నా పరిస్థితి దాటి ఉంటే ముఖ్యమంత్రిని కలిసి చర్చించి బీసీల సమస్యలు తీరుస్తానని జయపాల్ చెప్పడం జరిగింది ముఖ్యంగా ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసి జెడ్పిటిసిలు ఎక్కువగా గెలవటానికి ఆస్కారం ఉంది కాబట్టి పోటీ చేసి గెలవాలని సూచించడం జరిగింది.

ఆర్యే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఢిల్లీ వరకు అన్ని విధాల బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు మనం ఏకమై ఓటువేసుకుంటే మనదే అధికారం అవుతుంది జరిగింది ఈ సమావేశంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కె. సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బి కృష్ణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘండి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ శ్రీరామ్ సైదులు శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు లలిత రాణి కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి ఎంబిజి అధ్యక్షురాలు సంగమ్మ మరియు మహిళలు అభిమానులు అందరు పాల్గొని బిపి మండల్ గారి చిత్రపటానికి దండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు.

# 100 రోజుల ప్రణాళికతో మార్పుకు అభివృద్ధి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**9వ డివిజన్ బాబమ్మ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**





రాజేంద్రనగర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) 100 రోజుల ప్రణాళికలో మార్పుకు అభివృద్ధి చేయడానికి కృషి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 9వ డివిజన్ బాబమ్మ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ యాదయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లోని నార్మ్‌లో 115వ ఫౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్

**కొత్తగా నియమించబడిన 108 మంది శాస్త్రవేత్తలు 11-ఆగస్టు - 25 నవంబర్, 2025 మధ్య నిర్వహించబడే కోర్సులో చేరారు**

**పోషకాహార భద్రత, వాతావరణ మార్పు ప్రభావాలను పరిష్కారానికి కృషి చేయాలి- కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ సభ్యుడు డాక్టర్ చబిలేంద్ర రౌర్**











రాజేంద్రనగర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి) పోషకాహార భద్రత, వాతావరణ మార్పు ప్రభావాలను పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ సభ్యుడు డాక్టర్ చబిలేంద్ర రౌర్ పేర్కొన్నారు.115వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ ఆగస్టు 11, 2025న ఐసిఎఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్)లో ప్రారంభించబడింది. ఐసిఎఆర్ యొక్క ఈ ప్రధాన కార్యక్రమం వ్యవ సాయ పరిశోధన సేవలలో కొత్తగా నియమిం చబడిన శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేయడానికి మరియు శిక్షణ ఇవ్వడానికి రూపొంది ంచబడింది. ఈ శిక్షణ భారతదేశ వ్యవసాయ సవాళ్లను పరిష్కరి ంచడానికి అవసరమైన వృత్తిప రమైన నైపుణ్యాలు, దృక్పథాలు మరియు సహకార మనస్తత్వంతో వారిని సన్నద్ధం చేస్తుంది. మొత్తం మీద, కొత్తగా నియమించబడిన 108 మంది శాస్త్రవేత్తలు 11-ఆగస్టు - 25 నవంబర్, 2025 మధ్య నిర్వహించబడే కోర్సులో చేరారు. మొత్తం 108 మంది ప్రొబేషనర్లు, 73 మంది పురుషులు మరియు 35 మంది మహిళలు, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు మరియు 35 వ్యవసాయ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ సభ్యుడు డాక్టర్ చబిలేంద్ర రౌల్‌బీ మాజీ కార్యదర్శి, మాజీ ప్రత్యేక కార్యదర్శి, డిఎఆర్ఈ %d% ఐసిఎఆర్ కార్యదర్శి, న్యూఢిల్లీ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

1960లలో ఆహార కొరత నుండి స్వయం సమృద్ధి మరియు ఆహార భద్రత సాధించే వరకు భారతదేశం యొక్క ప్రయాణాన్ని ఆయన వివరించారు. పోషకాహార భద్రత, వాతావరణ మార్పు ప్రభావాలను పరిష్కరించేటప్పుడు నాణ్యత, మెరుగుదల, సహజ వనరులను పరిరక్షించడం మరియు యాంత్రీకరణ యొక్క సామాజిక-ఆర్థిక చిక్కులను అర్థం చేసుకోవడం వైపు దృష్టి మరల్చాల్సిన ప్రస్తుత అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రైతులకు మరియు సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలను అందించే ప్రాథమిక మరియు అనువర్తిత పరిశోధనలను కొనసాగించాలని ఆయన ప్రొబేషనరీ శాస్త్రవేత్తలను కోరారు.

నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్, డాక్టర్ గోపాల్ లాల్, ఐసిఎఆర్ వ్యవస్థలో చేపట్టిన ప్రభావవంతమైన పరిశోధన కార్యక్రమాల గురించి మాట్లాడారు. 115వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ యొక్క లక్ష్యాలను వివరించారు. కొత్తగా నియమించబడిన శాస్త్రవేత్తలతో విధేయత ప్రమాణం చేయించారు. దేశం యొక్క వ్యవసాయ పురోగతి పట్ల వారి నిబద్ధతను బలోపేతం చేశారు. ఈ కార్యక్రమంలో నార్మ్ లోని శాస్త్రవేత్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### గాజులరామారం సర్కిల్ ప్రజావాణిలో స్మశానవాటికల పనులు పూర్తి చేస్తానని డిప్యూటీ ఇంజనీర్ హామీ"



కుత్బుల్లాపూర్ ఆగస్టు 11(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజుల రామారం సర్కిల్ ప్రజావాణి కార్యక్రమంలో 129 సూరారం డివిజన్ పరిధిలోని కళావతి నగర్ లో హిందూ స్మశాన వాటికలో మరియు మార్కండేయ నగర్ లోని ముస్లిం స్మశాన వాటికలో అసంపూర్తిగా నిలిపివేసినటువంటి పనులపై డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అనంతరం డిప్యూటీ ఇంజనీర్ విశాలాక్షి కలిసి స్మశాన వాటికలో వసతులు లేక చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులపై క్షుణ్ణంగా వివరించి వసతులను ఏర్పాటు చేసే విషయంలో తక్షణమే చర్య తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. డి ఈ మాట్లాడుతూ స్మశానవాటికలు సమీక్షించి కావలసినటువంటి వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.

### కుమారుడు తప్పి పోయడానికి పోలీసులకు పిర్యాదు



ఘట్ కేసర్, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి ) వరంగల్‌కు చెందిన సందీప్ 28 తన కుటుంబం తో హైదరాబాద్ లోని మాదన్నపేట పేట్ లో నివసిస్తున్నాడని భార్య తో గొడవ పడి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలే దని ఘట్ కేసర్ సి ఐ బాల స్వామి తెలిపారు, మొబైల్ ఇంట్లో పెట్టి బయట కు వెళ్లాడని, ఘట్ కేసర్ లోని మై సమ్మ గుట్ట లోని భరత్ పెట్రోల్ బంక్ లో ఉన్నాడని తెల్సి, మరుసటి రోజు తన భార్య అదపా లత బంధువులతో కలిసి చుట్టు ప్రక్క ల వెతకగా కానరాలేదని కుటుంబి కుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు,

### ఏకగ్రీవంగా విజయపురి కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు




ఘట్ కేసర్, ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి) ఘట్ కేసర్ మునిసిపాలిటీ పరిధిలోని చౌదరిగుడా విజయపురి కాలనీలో విజయపురి కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కమిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా దోర్నాల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ భాను కుమార్ గౌడ్, కోశాధికారిగా గద్దం నరేష్ , ఉపాధ్యక్షుడిగా రాజు రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ప్రకాష్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్ తదితరులను ఎన్నుకున్నారు. వీరితోపాటు శంకర్, ప్రవీణ్, పవన్, బిక్కు నాయక్ సురేష్ శ్రీకాంత్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు. షేక్ మీరా, వెంకటేష్, ప్రతాపరెడ్డి, నాయక్, శ్రీధర్, దిగంబర్ లను గౌరవ సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి మా లక్ష్యం అన్నారు, కాలనీకి ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో సత్కరించారు.

---

# పింఛన్లు పెంచేదాకా అలుపెరుగని పోరాటమే శరణ్యం

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**పింఛన్ల పెంపుకై ఉద్యమిస్తుంటే చీమ కుట్టినట్లు లేదు**

**పింఛన్ల పెంపుపై కాంగ్రెస్ మౌనం ఏంటో స్పష్టం చేయాలి ఎమ్మార్పీఎస్ మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్షం**




యాచారం, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంచుతామని మోసం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు మౌన ప్రదర్శన వహిస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీ కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. సోమవారం మంతన్ గౌరెల్లి, మాల్ లో పింఛనుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడారు. పింఛన్ల పెంపు, పెండింగ్ పింఛన్లు మంజూరుకై నిరంతరం పింఛనుదారులతో ఉద్యమిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్లు లేకపోగా ప్రభుత్వంలో చలనం కొరవడిందని అన్నారు. అధికారం చేపట్టిన నెల రోజుల్లోనే పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం.. నేటికీ పింఛన్ల పెంపు పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఓట్లు దండుకుంటు అధికార అందలమెక్కి వేలాది మంది పింఛన్దారుల సంక్షేమాన్ని విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. పింఛనుదారులు పింఛన్ల పెంపు కోసం రోడ్డు ఎక్కి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించే పరిస్థితి ప్రభుత్వం తీసుకొచ్చిందంటే ప్రభుత్వానికి పింఛనుదారుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పింఛన్లు పెంచేదాకా ఆరు పెరుగని పోరాటమే శరణ్యం అని పింఛన్ల పెంపే లక్ష్యంగా ప్రభుత్వంపై ప్రతిపక్ష హోదాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ మౌనం వహించడం ఏంటని ప్రశ్నించారు.

సెప్టెంబర్ 3న చలో హైదరాబాద్ విజయవంతం చేయుటకు ఈ నెల 18న మండల కేంద్రంలో జరిగే పింఛన్దారుల నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.